Website: www.subhatelangana.in
సోమవారం
29 జూలై 2024
ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్
సంపుటి : 8
సంచిక : 86
పేజీలు : 6
వెల : 3/-


RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

మేడ్చల్

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



## సెంట్రలైజ్డ్ కిచెన్‌లతో మధ్యాహ్న భోజనం

**పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం కూడా**

**పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో.. తర్వాత రాష్ట్రమంతా అమలు**

**ఫౌండేషన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్/కొడంగల్, శుభ తెలంగాణ**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా సెంట్రలైజ్డ్ కిచెన్‌లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయాన్నే అల్పాహారం కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తోంది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టి, ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. హరే రామ–హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. అలాగే, వివిధ కంపెనీల కార్పొరేట్ - మిగతా3లో

## బదిలీల్లేవ్.. పదోన్నతుల్లేవ్!

- ఆదాయం పెరుగుతున్నా.. సిబ్బంది అరకొరే
- కొత్త స్టేషన్ల ప్రతిపాదనలూ కాగితాలకే..
- సంస్కరణకు దూరంగా ఎక్సైజ్ శాఖ



**హైదరాబాద్, శుభ తెలంగాణ**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రస్తుతం బదిలీలు జరుగుతున్నాయి. ఈ నెల 31 వరకు వీటిని పొడిగించారు. అయితే ఎక్సైజ్‌శాఖలో మాత్రం వాటి ఊసే లేదు. అధిక ఆదాయం ఆర్జించే శాఖలైన రిజిస్ట్రేషన్, ఆబ్కారీలో వీలును బట్టి బదిలీలు చేసుకునే వెసులుబాటు ఉంది. రిజిస్ట్రేషన్ శాఖలో బదిలీలు కొనసాగుతున్నా.. ఆబ్కారీలో ఆ దిశగా ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. చివరిసారిగా ఎక్సైజ్ శాఖలో 2018లో పూర్తిస్థాయి బదిలీలు జరిగాయి. ఆ తర్వాత సాధారణ ఎన్నికల నేపథ్యంలో.. ఒకేచోట మూడేళ్ల పైబడి - మిగతా3లో




### బడ్జెట్‌లో మధ్యతరగతి, యువతకు పెద్దపీట

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- విద్య, ఉన్నత విద్య కోసం సబ్సిడీ లేదా వడ్డీలేని రుణాలను పెద్దసంఖ్యలో అందచేస్తాం
- ఇది స్వదేశంలో విద్య, ఉన్నత విద్య అభ్యసించాలని కోరుకునే మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూర్చుతుంది

## బోనమెత్తిన భాగ్యనగరం

హైదరాబాద్‌లో ఘనంగా ఉత్సవాలు.. పాత బస్తీలో అంబరాన్నంటిన వేడుకలు

లాల్ దర్వాజ గుడికి పోటెత్తిన భక్తజనం.. అమ్మవారి సన్నిధిలో ప్రముఖుల పూజలు



3

## గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు



- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మంత్రి కేటీఆర్ మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారని
- కేసీఆర్ ప్రభుత్వ చర్యల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
- హిట్లర్‌ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు
- గత ప్రభుత్వంలో ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టం
- రైతులకు వీలైనంత మేలు చేయాలని మేం భావిస్తున్నాం.

**హైదరాబాద్, శుభ తెలంగాణ**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ అబద్ధాలు మాట్లాడుతు న్నారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ చర్యల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. జలసౌదలో అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించారు. నీటిపారుదల శాఖకు - మిగతా3లో



### చెత్త అర్బన్ ప్లానింగ్‌కు ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు

- పేలవమైన టౌన్ ప్లానింగ్, ఇన్‌స్టిట్యూట్ల బాధ్యతారాహిత్యానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు
- ఢిల్లీలోని ఓ భవనంలోని బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం
- బేస్‌మెంట్‌లో కోచింగ్ సెంటర్ ఎలా నడుస్తోంది? వారికి లైసెన్స్ ఉందా?
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారు

- జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి
- ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదు
- 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే..
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేది
- ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చింది



**కల్వకుర్తి, శుభ తెలంగాణ**

దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళులు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు. జైపాల్‌రెడ్డి వల్ల పదవులకు గౌరవం వచ్చింది.. జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశా రు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో - మిగతా3లో

# అఖిలేష్ రాజీనామా.. కొత్త ప్రతిపక్ష నేత ఎంపిక

**లఖ్‌నవూ, శుభ తెలంగాణ :** ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా సమాజవాదీ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాతా ప్రసాద్ పాండేను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అయితే ఇప్పటి వరకు యూపీ అసెంబ్లీలో సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి ఎంపీగా అఖిలేష్ యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో కర్హల్ అసెంబ్లీ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దాంతో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక అనివార్యమైంది.

**ఎస్పీ కీలక ప్రకటన...**
అలాంటి వేళ.. ఆ పార్టీ సీనియర్ నేతల్లో ఒకరైన మాతా ప్రసాద్ పాండేను ప్రతిపక్ష నేతగా పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే యూపీ అసెంబ్లీలో విప్‌గా పార్టీ ఎమ్మెల్యే కమల్ అక్తర్, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ కుమార్ వర్మను డిప్యూటీ విప్‌గా నియమించింది. ఆదివారం లఖ్‌నవూలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమావేశమైయ్యారు.

**సూపర్ సీనియర్ నేత.. అందుకే...**
అనంతరం ఈ మేరకు సమాజవాదీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు పార్టీలోని అత్యంత సీనియర్ నేతల్లో మాతా ప్రసాద్ పాండే ఒకరు. ప్రస్తుతం ఆయన ఎటావా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గతంలో ఏడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ క్రమంలో రెండు సార్లు యూపీ అసెంబ్లీ స్పీకర్‌గా సైతం మాతా ప్రసాద్ పాండే వ్యవహరించారు.



**లోక్‌సభ ఎన్నికల్లో పుంజుకున్న ఎస్పీ...**
మరోవైపు దేశంలోనే ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక లోక్‌సభ స్థానాలు 80 ఉన్నాయి. అలాంటి రాష్ట్రంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చాలా స్థానాల్లో ఓటమిని చవి చూసింది. అయితే ఈ ఎన్నికల్లో సమాజావాదీ పార్టీ ఎంపీలు 37 స్థానాలను కైవసం చేసుకుంటే.. బీజేపీ మాత్రం 33 స్థానాలకు పరిమితమైంది.

**ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు..**
దీంతో యూపీలో పార్టీ ఓటమికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కారణమనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం యూపీలో పార్టీ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో ఒకటికి రెండు సార్లు సీఎం యోగి, ఆర్ఎస్ఎస్ చీఫ్ భేటీ అయ్యారు. ఇంకోవైపు యూపీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు సైతం ఈ లోక్ సభ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించాయి. దాంతో ఆ యా పార్టీలు సైతం కొన్ని సీట్లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

**సీఎం.. డిప్యూటీ సీఎంల మధ్య పెరిగిన దూరం...**
అదీకాక.. ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగికి డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యల మధ్య దూరం పెరిగిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. అలాగే ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేశవ్ ప్రసాద్ మౌర్యతోపాటు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి వేర్వేరుగా ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పార్టీ చీఫ్ జేపీ నడ్డా సూచించారు. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేశవ్ ప్రసాద్ మౌర్య పేరు వినిపిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నుకునే అవకాశముంది.

## బడ్జెట్‌లో మధ్యతరగతి, యువతకు పెద్దపీట





కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి, యువత సహా అన్ని వర్గాల వారికీ మేలు చేసే చర్యలు ప్రకటించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి, యువత, ఎంఎస్ఎంఈలు ఇలా అన్ని వర్గాల వారికీ ఈ బడ్జెట్‌లో ఉపకరించే ప్రకటనలు ఉన్నాయని చెప్పారు. విద్య, ఉన్నత విద్య కోసం సబ్సిడీ లేదా వడ్డీలేని రుణాలను పెద్దసంఖ్యలో అందచేస్తామని, ఇది స్వదేశంలో విద్య, ఉన్నత విద్య అభ్యసించాలని కోరుకునే మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూర్చుతుందని మంత్రి వివరించారు.
నిర్మలా సీతారామన్ ఆదివారం బెంగళూర్‌లో విలేకరులతో మాట్లాడారు. కర్నాటకకు కేంద్ర ప్రభుత్వం సరైన విధంగా నిధులు కేటాయించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని చెప్పారు. గత పదేండ్లలో కర్నాటకకు కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. కర్నాటకకు కేంద్రం తగినంతగా నిధులు కేటాయించలేదని ప్రభుత్వం ప్రజలను తప్పుదారిపట్టించేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 2004, 2014 మధ్య ఢిల్లీలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు కర్నాటకకు కేవలం రూ. 81,791 కోట్లు లభించగా, మోదీ పదేండ్ల పాలనలో కర్నాటకకు ఏకంగా రూ. 2,95,818 కోట్లు దక్కాయని చెప్పారు. యూపీఏ హయాంలో కర్నాటకకు రూ. 60,779 కోట్లు గ్రాంట్లు మంజూరు కాగా, మోదీ హయాంలో ఏకంగా రూ. 2.39 లక్షల కోట్లు వచ్చాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.

# మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

**ముంబై, శుభ తెలంగాణ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో పశ్చమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రసంగిస్తుండగా మైక్ కట్టివేయడం ఆమెను అవమానించడమేనని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా మైక్ ఆపేసే ప్రక్రియ ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. నీతి ఆయోగ్ అంటే ఆర్థిక కమిషన్ అని, దానిని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పేరును నీతి ఆయోగ్‌గా మార్చినంత మాత్రాన ఆ పేరు చెప్పి రాజకీయాలు చేయడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల కు అనేక సమస్యలు ఉంటాయని, వాటిని తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

**మా సీఎం ఉత్త చేతులతో వచ్చారు..**
కేంద్ర బడ్జెట్‌లో మహారాష్ట్రకు నిధుల కేటాయింపు, పన్నుల పంపిణీ వ్యవహారంపై కూడా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై సంజయ్ రౌత్ విమర్శలు గుప్పించారు. కేంద్రం కేటాయించిన నిధులు దేశ ప్రజలకు చెందినవని, వివిధ పన్నుల రూపేణా వీటిని వసూలు చేస్తుంటారని చెప్పారు. అలాంటప్పుడు మహారాష్ట్రకు బడ్జెట్‌లో దక్కిందేమిటి? అని ప్రశ్నించారు. తమ ముఖ్యమంత్రి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని విమర్శించారు.

**మమత వివాదం..**
కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ పాలిత రాష్ట్రాలకే నిధులు కేటాయించి తమ రాష్ట్రాల పట్ల వివక్ష చూపారంటూ పలు రాష్ట్రాల సీఎంలు 'నీతి ఆయోగ్' సమావేశాన్ని బహిష్కరించగా, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. అయితే, సమావేశం నుంచి ఆమె వాకౌట్ చేశారు. తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఆమె ఆరోపించారు. ఏపీ, గోవా, అసోం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంలు మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇచ్చారని ఆరోపించారు. తదుపరి నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని చెప్పారు. కాగా, మమత ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ప్రసంగానికి కేటాయించిన పూర్తి సమయాన్ని మమత ఉపయోగించుకున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. కొందరు ముఖ్యమంత్రులు స్వయంగా రిక్వెస్ట్ చేసుకుని తమ కు కేటాయించిన సమయం కంటే ఎక్కువ సేపు మాట్లాడా రని, వారికి అదనపు సమయం కేటాయించారని చెప్పారు. సీఎం మమతా బెనర్జీతో సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదనీ, కేవలం అబద్ధాల ప్రచారానికి మమత దిగారని తెలిపారు.




**నీతి ఆయోగ్ భేటీలో దీదీని అవమానించడం దురదృష్టకరం : కాంగ్రెస్**
నీతి ఆయోగ్ సమావేశంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని అవమానించిన తీరు అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ అన్నారు. పార్లమెంట్‌లో విపక్ష నేతల మైక్ కట్ చేయడం ఇప్పటివరకూ చూశామని, ఇక నీతి ఆయోగ్ సమావేశంలోనూ సీఎంల మైక్‌లు కట్ చేయడం వరకూ కాషాయ పాలకులు వెళ్లడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. మైక్ ఆపేస్తే అందరూ మౌనం దాల్చుతారని బీజేపీ పాలకులు అనుకుంటున్నారని, కానీ దేశ ప్రజలు ఇదంతా గమనిస్తున్నారనేది కాషాయ పాలకులు గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. నీతి ఆయోగ్ సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను మాట్లాడటం ప్రారంభించిన ఐదు నిముషాల తర్వాత తన మైక్రోఫోన్‌ను ఆపేశారని, అదే సమయంలో మిగతా సీఎంలు చాలాసేపు ప్రసంగించడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. 'ఇది చాలా అవమానకరం. ఇక ముందు జరిగే సమావేశాలకు హాజరు కాబోను' అని ఆమె స్పష్టం చేశారు.

# మహిళ ఫిర్యాదు.. టీఎంసీ మరో నేత అరెస్ట్

**కోల్‌కతా, శుభ తెలంగాణ :** పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆ పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ నుంచి ఆ పార్టీలోని కింద స్థాయి నేతలు వరకు అందరిని వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇటీవల సందేశ్‌కాలీలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, చోప్రాలో టీఎంసీ నేత తాజ్‌ముల్‌ల వ్యవహారంపై విమర్శలు వెల్లువెత్తాయి.

**టీఎంసీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ..**
తాజాగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ సైతం వార్తల్లో నిలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని కల్నాలో మహిళపై ఆయన దాడి చేశాడు. దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వీడియో ఆధారంగా.. మహిళ ఫిర్యాదు మేరకు గోపాల్ తివారీని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వివరించారు. ఫిర్యాదు చేసిన మహిళ నివాసం పక్కన ఖాళీ స్థలంలో గోపాల్ తివారీ ప్రహరి నిర్మించే క్రమంలో వీరి మధ్య ఘర్షణ తలెత్తిందని పోలీసులు తెలిపారు. అయితే తన ఇంట్లోకి గోపాల్ తివారీ ప్రవేశించి.. తనపై దాడి చేశారని ఆమె ఆరోపించింది. అలాగే అతడి అనుచరులు తన కుమార్తెతోపాటు తన అత్తపై దాడి చేశారని సదరు మహిళ తన ఫిర్యాదులో పేర్కొంది.



**మొన్న సందేశ్‌కాలీ.. నిన్న చోప్రా**
పశ్చిమ బెంగాల్‌లోని దేశ సరిహద్దు ప్రాంతంలో సందేశ్‌కాలీ కుగ్రామం. ఈ గ్రామంతోపాటు పరిసర గ్రామాలపై టీఎంసీ నేత షాజహాన్ అజమాయిషీ చెలాయిస్తున్నాడు. ఆ క్రమంలో అతడి కారణంగా సందేశ్‌కాలీలో చోటు చేసుకున్న అక్రమాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి బీజేపీకి ఇదే అంశం ప్రచార అస్త్రంగా మలుచుకుంది. ఇక పశ్చిమ బెంగాల్‌లోని చోప్రాలో ఓ వ్యక్తితో మహిళ అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో నడిరోడ్డుపై వారిద్దరిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత తజుముల్ విచక్షణారహితంగా దాడి చేశాడు. అందుకు సంబంధించిన వీడియోలు.. అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. ఈ ఘటనపై బీజేపీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు...ఈ ఘటనపై ఆ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం సైతం స్పందించింది. ఆ క్రమంలో రాష్ట్రంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల అరాచకాలకు అడ్డు అనేది లేకుండా పోయిందనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. తాజాగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ వ్యవహారంతో మరోసారి ఆ పార్టీ నేతల ఆగడాలు వెలుగులోకి వచ్చినట్లు అయింది.

**ఓ వైపు బంగ్లాదేశ్‌లో హింసా.. మరోవైపు సీఎం మమత ప్రకటన...**
మరోవైపు.. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. వారికి ప్రజల మద్దతు తోడయింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో దేశ్యావ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. అలాంటి వేళ.. బంగ్లాదేశ్ హింసతో బాధితులుగా మారిన వారు బెంగాల్ వస్తే ఆశ్రయం కల్పిస్తామంటూ సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. ఈ ప్రకటనపై బంగ్లాదేశ్ కాస్తా ఘాటుగా స్పందించింది. ఇక కేంద్రంలోని బీజేపీ అయితే సీఎం మమత వ్యాఖ్యలపై మండిపడింది.

## విపక్షాల్లో నాయకత్వ పోరు




నీతి ఆయోగ్ భేటీలో తనను మాట్లాడేందుకు అనుమతించలేదని, తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. విపక్షంలో నాయకత్వం కోసం పోటీ మొదలైందని బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది పేర్కొన్నారు. నీతి ఆయోగ్ భేటీకి విపక్ష ముఖ్యమంత్రులు హాజరు కారని కాంగ్రెస్ ప్రకటించిన క్రమంలో మీడియా దృష్టిని ఆకర్షించేందుకే మమతా బెనర్జీ ఢిల్లీ చేరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని గుడ్డిగా అనుసరించబోననే సంకేతాలు పంపుతూ తాను స్వతంత్రంగా వ్యవహరిస్తానని చాటేందుకే ఆమె నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యారని చెప్పారు. కాంగ్రెస్ కంటే ఎక్కువగా తాను ఫోకస్ కావాలని ఆమె కోరుకుంటారని చెప్పారు. మమతా బెనర్జీ మైక్‌ను స్విచాఫ్ చేయలేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే స్పష్టం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ఎదుగుదలతో ప్రాంతీయ పార్టీల భవితవ్యం గురించి మమతా బెనర్జీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాగా, నీతి ఆయోగ్ సమావేశంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని అవమానించిన తీరు అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ అన్నారు. పార్లమెంట్‌లో విపక్ష నేతల మైక్ కట్ చేయడం ఇప్పటివరకూ చూశామని, ఇక నీతి ఆయోగ్ సమావేశంలోనూ సీఎంల మైక్‌లు కట్ చేయడం వరకూ కాషాయ పాలకులు వెళ్లడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. మైక్ ఆపేస్తే అందరూ మౌనం దాల్చుతారని బీజేపీ పాలకులు అనుకుంటున్నారని, కానీ దేశ ప్రజలు ఇదంతా గమనిస్తున్నారనేది కాషాయ పాలకులు గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే.

## ప్రపంచంలోనే హైస్పీడ్ ఇంటర్నెట్



మీరు వాడే నెట్ స్పీడ్ ఎంత మొబైల్ లో అయితే 4జీ, 5జీతో 100 ఎంబీపీఎస్ వరకు వస్తుంది. ఇంట్లో పెట్టుకునే బ్రాండ్ బ్యాండ్ ఇంటర్నెట్ స్పీడ్ ఒక జీబీపీఎస్ వరకు ఉంటుంది. కానీ ఏకంగా 400 టీబీలకుపైగా ఇంటర్నెట్ స్పీడ్ తెలుసా? అంటే సెకనుకు 4 లక్షల జీబీపీఎస్ స్పీడ్ అన్నమాట. యూకేలోని ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఇంత స్పీడ్ ఇంటర్నెట్ ను సాధించగలిగారు.

**వేర్వేరు వేవ్ లెంత్ లను వినియోగించి..**
సాధారణంగా ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లలో నిర్ణీత వేవ్ లెంత్ ఉన్న కాంతిని ఉపయోగించి సమాచారాన్ని ప్రసారం చేస్తారు. కాంతి ద్వారానే డేటా ట్రాన్స్ ఫర్ అవుతుంది. అయితే ఒకే వేవ్ లెంత్ ఉన్న కాంతిని మాత్రమేకాకుండా.. వేర్వేరు వేవ్ లెంత్ లు ఉన్న కాంతిని ఒకే సమయంలో ఉపయోగించడం ద్వారా శాస్త్రవేత్తలు హైస్పీడ్ ఇంటర్నెట్ ను సాధించగలిగారు. ఈ టెక్నాలజీకి జపాన్ శాస్త్రవేత్తలు అనుసరించిన విధానమే మూలం. కొన్నేళ్లుగా దీనిపై పరిశోధనలు చేస్తున్న జపాన్ శాస్త్రవేత్తలు కొన్ని నెలల కింద ఏకంగా 301 టీబీపీఎస్ స్పీడ్ తో డేటాను ప్రసారం చేయగలిగారు. ఇప్పుడు అదే తరహా టెక్నాలజీని మరింత మెరుగుపర్చి ఏకంగా 402 టీబీపీఎస్ స్పీడ్ సాధించినట్టు ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ఇయాన్ ఫిలిప్స్ వెల్లడించారు.

**ఇప్పుడున్న కేబుల్స్ తోనే ఆ స్థాయి స్పీడ్..**
ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఫైబర్ ఆప్టిక్ కేబుళ్ల ద్వారానే 402 టీబీపీఎస్ వేగం సాధించగలిగారు. అంటే కొత్తగా కేబుళ్లను మార్చాల్సిన అవసరం ఉండదు. కేవలం డేటాను ప్రసారం చేసే చోట, రిసీవ్ చేసుకునే చోట చిన్నపాటి పరికరాలు, యాంప్లిఫయర్లను వాడితే చాలని శాస్త్రవేత్త ఇయాన్ ఫిలిప్స్ వెల్లడించారు. త్వరలోనే ఈ టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

## చెత్త అర్బన్ ప్లానింగ్‌కు ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు



ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ప్రమాదంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బేస్‌మెంట్‌లో నీటి ఎద్దడి కారణంగా ముగ్గురు విద్యార్థులు మృతికి సంతాపం తెలిపారు. పేలవమైన టౌన్ ప్లానింగ్, ఇన్‌స్టిట్యూట్ల బాధ్యతారాహిత్యానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారన్నారు. ఢిల్లీలోని ఓ భవనంలోని బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరమని రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. గతంలో వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. మౌలిక సదుపాయాల లేమి వ్యవస్థ వైఫల్యమేనన్నారు. బాధ్యతారాహిత్యానికి ప్రతి స్థాయిలో జనం ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతి పౌరుడి హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. వారు సురక్షితంగా జీవించే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఘటనపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రభుత్వం, ఎంసీడీపైనా ప్రశ్నలు సంధించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని.. మానవ నిర్మిత విషాదమన్నారు. బేస్‌మెంట్‌లో కోచింగ్ సెంటర్ ఎలా నడుస్తోంది? వారికి లైసెన్స్ ఉందా? ఈ ప్రశ్నలకు మాకు సమాధానాలు లేవన్నారు. ఒకరినొకరు ప్రశ్నించుకోవడం, ఆరోపణలు చేసుకోవడం చాలా తేలిక అని.. దాంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో నీరు నిండిపోవడంతో ఒక విద్యార్థి, ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతులను శ్రేయా యాదవ్, తాన్యా సోని, నవీన్ డెల్విన్‌గా గుర్తించారు. ఘటన నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారిద్దరినీ విచారిస్తున్నారు.

# బోనమెత్తిన భాగ్యనగరం..



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** నెత్తిన బోనమెత్తిన ఆడబిడ్డల భక్తి పారవశ్యం.. అమ్మవారు ఆవహించి సిగమూగిన శివసత్తుల పూనకం.. ఒంటి నిండా పసుపు ధరించి, ముఖానికి మెరిసే రంగులద్ది, చేతిలో కొరడా ఝుళిపిస్తూ పోతరాజుల వీరంగం.. డప్పు చప్పుళ్లు, పోరగాళ్ల చిందుల నడుమ ఆదివారం హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల పండుగ జోరుగా సాగింది. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఇక్కడి ప్రముఖ ఆలయమైన లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి దేవస్థానంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాకాళికి కొత్త బట్టలు పెట్టి, బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా లాల్‌దర్వాజలో ఉత్సవాలు జరిగే రోజునే నగరవాసులందరూ బోనాల పండుగను జరుపుకుంటారు. పండుగ సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు కోళ్లు, యాటలతో భక్తులు మొక్కులు చెల్లించారు. మహిళలు అమ్మవార్లకు తొట్టెలు కట్టారు. విద్యుత్ దీపాల వెలుగులు, రంగు రంగుల పూలతో చేసిన అలంకరణలతో ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. బోనాల నేపథ్యంలో నగరంలోని వివిధ ఆలయాలకు రాజకీయ ప్రముఖులు తరలివెళ్లారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. అమీర్‌పేటలోని కనకదుర్గ అమ్మవారిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. లోయర్‌ట్యాంక్ బండ్ శ్రీకనకాల కట్టమైసమ్మ దేవాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు పూజలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మీర్ ఆలం మండి మహా కాళేశ్వర ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


# బదిలీల్లేవ్.. పదోన్నతుల్లేవ్!

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో ఆ శాఖ ఉద్యోగులకు పెద్దఎత్తున స్థానచలనం జరిగింది. అయితే అవి తాత్కాలిక బదిలీలే కావడంతో మళ్లీ తిరిగి పాత స్థానాలకు పంపి, పాత స్థానాల సర్వీసు సీనియారిటీ ఆధారంగా పూర్తిస్థాయి బదిలీలు చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు. ముఖ్యంగా దంపతుల బదిలీలు ఇతర శాఖల్లో పూర్తవుతున్నా.. ఎక్సైజ్‌లో చేయకపోవడంతో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ చెక్ పోస్టులు ఎక్కడెక్కడో సరిహద్దులు, మారుమూల ప్రాంతాల్లో ఉంటాయి. ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి ఉండటంతో అక్కడ ఏడాదిలో బదిలీలు చేపట్టాలి. అయితే ఏళ్ల తరబడి బదిలీలు చేపట్టకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

**ఆదాయం సరే.. సంస్కరణలెప్పుడు..?**

ఆబ్కారీ శాఖను పాలకులు బంగారు గుడ్లు పెట్టే బాతుగా చూస్తున్నారే తప్ప.. శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారు.



సంస్కరణల అమలుపై దృష్టి పెట్టడం లేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ బడ్జెట్‌లో అదనంగా రూ.5 వేల కోట్ల ఆదాయం ఆర్జించాలని ఆబ్కారీ శాఖకు టార్గెట్ పెట్టారు. మద్యం విక్రయాలతోనే ఈ ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సర్కారు భావిస్తుంది తప్ప.. సంస్కరణలు అమలుచేసి ఇతర ప్రత్నామ్నాయ మార్గాలు వెతకాలన్న ఆలోచన లేకుండా పోయింది. అబ్కారీ శాఖలో మార్పులకు శ్రీకారం చుట్టాలన్న లక్ష్యంగా గత సర్కారు ఆగస్టు-2020లో జీవో నంబర్ 94 విడుదల చేసింది. దీని ప్రకారం కొత్తగా 14 స్టేషన్లు, 8 చెక్‌పోస్టులు, డిస్టిలరీ, డిపోలు మంజూరు చేసింది. కొత్తవాహనాలు కొనుగోలుతోపాటు పోస్టింగులకు కూడా అనుమతించింది. కొత్తగా మంజూరు చేసిన పోస్టుల్లో రాష్ట్రస్థాయిలో ఒక అదనపు కమిషనర్, మరో జాయింట్ కమిషనర్, 3 డిప్యూటీ కమిషనర్లు, 4 అసిస్టెంట్ కమిషనర్లు, 12 సూపరింటెండెంట్‌లు, 18 ఇన్‌స్పెక్టర్లు, 18 సీనియర్ అసిస్టెంట్‌లు, 19 కానిస్టేబుల్, 25 ఆఫీస్ సూపరింటెండెంట్‌తో పాటు మొత్తం 131 పోస్టులున్నాయి. ఎక్సైజ్ స్టేషన్లను పెంచి అక్రమ మద్యాన్ని నియంత్రిస్తే ప్రభుత్వ ఖజానాకు మరింత ఆదాయం వస్తుందని గత ప్రభుత్వం భావించింది. అలాగే కొత్త పోస్టులతో పదోన్నతులు వస్తాయని ఇటు ఉద్యోగులూ ఆశపడ్డారు. కానీ ఈ అంశం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. నాలుగేళ్లు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

# గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు

-మొదటిపేజీ తరువాయి

చెందిన సలహాదారులు, కార్యదర్శులు, ఈఎన్సీలు, కింది స్థాయి అధికారులు రివ్యూలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఉత్తమ్ సంచలన ఆరోపణలు చేశారు.

**ప్రాజెక్ట్ ప్లాన్ లోపభూయిష్టం**

"కేటీఆర్ జోసెఫ్ గోబెల్ రామారావు అనిపేరు పెట్టుకుంటే మంచిది.. గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు. హిట్లర్‌ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు" అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్ట్ ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టంగా చేపట్టారని ఆరోపించారు. కేటీఆర్ మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద అంబేద్కర్, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం పనులు తలపెట్టిందని గుర్తుచేశారు. తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో దాని పనులు కొనసాగించారని అన్నారు. ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కూడా అడిగారని గుర్తుచేశారు. రూ.85 వేల కోట్లకు వ్యయం పెంచారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు.

**కేసీఆర్ గొప్పలు చెప్పుకున్నారు..**

"కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం. గత ప్రభుత్వంలో ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టం. రైతులకు వీలైనంత మేలు చేయాలని మేం భావిస్తున్నాం. ఐదుగురు రిటైర్డ్ ఇంజినీర్లతో కమిటీ. మేడిగడ్డ ప్రారంభం



నుంచే 3 బ్యారేజీల నుంచి లీకేజీలు. మేడిగడ్డ పునాదుల నుంచే సరిగా పనులు జరగలేదు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులు పణంగా పెట్టి ప్రాజెక్టు కట్టలేదు. తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టి ప్రాజెక్టు కట్టారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపారు. రీ డిజైనింగ్, రీ ఇంజినీరింగ్‌తోనే మేడిగడ్డ కుంగింది. ఆ నిర్వాకం ముమ్మాటికీ మాజీ సీఎం కేసీఆర్‌దే. ఆయన స్వయంగా డిజైన్ చేశానంటూ గొప్పలు చెప్పుకున్నారు. కట్టినప్పుడు, కూలినప్పుడు అధికారంలో ఉన్నది మీరే. కూలిన 47 రోజుల తర్వాత కాంగ్రెస్ అధికారం చేపట్టింది. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన పాపం బీఆర్ఎస్‌దే. వాస్తవాలను వక్రీకరించడం గులాబీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. కమీషన్లకు కక్కుర్తిపడి ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారు. ఇప్పటికైనా గోబెల్ ప్రచారం ఆపండి" అని మంత్రి ఉత్తమ్ హితవు పలికారు.

ప్రాజెక్టులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు

తెలంగాణ ఆర్థిక బడ్జెట్‌లో నీటిపారుదల రంగం మీద స్పష్టత వచ్చిందని తెలిపారు. రూ. 10,820 కోట్లు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కేటాయించిందని వివరించారు. ఎక్కడ పనులు అగాయో.. ఎవరికి డబ్బులు ఇవ్వాలనేది సమీక్షలో చర్చ జరిగిందని వెల్లడించారు. వానకాలంలో కొన్ని చోట్ల వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

**కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారు..**

ఈ ఆర్థిక ఏడాది నీటిపారుదల శాఖలో రూ.10,820 కోట్ల పనులకు ఆర్థిక శాఖ అనుమతిచ్చిందని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. నీటిపారుదలకు సంబం ధించి అన్ని చెరువుల నుంచి జలాశయాల వరకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి చర్చించామని అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో కొత్త చాప్టర్ ప్రారంభించాలని.. అది రైతులకు ప్రజలకు మేలు జరగాలని సమీక్ష చేశామని తెలిపారు.

**6.30 లక్షల ఎకరాలకు నీరు..**

సంవత్సరంలో 6.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు కొత్త ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం 6 నుంచి 6.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఇవ్వాలని ప్లాన్‌తో ముందుకు వెళున్నామని వివరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షించి పనుల పరిశీలించాలని చర్చిస్తామని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి అధికార దుర్వినియోగం చేయమని కమీషన్‌ల కక్కుర్తి కోసం ప్రాజెక్టులు కట్టమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# అక్బరుద్దీన్‌కు దమ్ముంటే కొడంగల్ బరిలో నిలవాలి

**ఎంఐఎం గోడ మీద పిల్లిలాంటి పార్టీ అంటూ బండి సంజయ్ ఫైర్**

**ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరుతారని ఎద్దేవా**

**కొడంగల్ నుంచి పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కనివ్వబోమని హెచ్చరిక**

మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి ఏమాత్రం దమ్మున్నా వచ్చే ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేయాలని బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ సవాలు విసిరారు. వచ్చే ఎన్నికల్లో అక్బరుద్దీన్‌ను కొడంగల్ నుంచి బరిలోకి దింపి గెలిపించి డిప్యూటీ సీఎం పదవి ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు బండి ఇలా స్పందించారు. ఆ స్థానం నుంచి ఆయనను బరిలోకి దింపితే డిపాజిట్ కూడా దక్కనివ్వబోమని హెచ్చరించారు. ఎంఐఎం గోడ మీద పిల్లిలాంటి పార్టీ అని, ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరడం ఆ పార్టీకి అలవాటేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో బోనాల పండుగకు ప్రభుత్వం రూ. 5 లక్షలు మాత్రమే ఇస్తే, రంజాన్ పండుగకు రూ. 33 కోట్లు ఇచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని చెప్పారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్‌ల'తో మధ్యాహ్న భోజనం

-మొదటిపేజీ తరువాయి

సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎసఆర్) నిధులను సైతం ఇందుకోసం వినియోగించుకోవాలని యోచిస్తోంది. ఈ మేరకు హరే రామ-హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ అయ్యారు. కొడంగల్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ పనులు పూర్తయిన వెంటనే.. ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 28 వేల మంది విద్యార్థులకు రోజూ ఉదయం అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలని సూచించారు.

**నూతన గవర్నర్ జిష్ణుకు స్వాగతం**

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మకు ప్రజల తరఫున స్వాగతం పలుకుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ 'ఎక్స్'లో సీఎం పోస్ట్ చేశారు.

**మన సంస్కృతిని కాపాడుకుందాం: సీఎం రేవంత్**

వేల ఏళ్ల నాటి సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రపంచపటంలో తెలంగాణ తన ప్రత్యేకతను నిలుపుకొంటోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు తదితరులు ఈ ప్రాంతాన్ని పరిపాలించి తమదైన వారసత్వ సాంస్కృతిక ముద్రను వేశారని తెలిపారు. ఆదివారం కుతుబ్‌షాహీ టూంబ్స్‌లో సాంస్కృతిక శాఖ, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పునరుద్ధరణ ప్రాజెక్ట్ పనుల ముగింపు కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందల, వేల ఏళ్ల నాటి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో నిండిన తెలంగాణ సమ్మిళిత సంస్కృతిని కాపాడుకోవాలన్నారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, పాయిగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు చారిత్రక అద్భుతాలని చెప్పారు. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని, సహజీవనానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. శతాబ్దాల క్రితం నాటి కుతుబ్‌షాహీ సమా?ధులను శిథిలావస్థ నుంచి పరిరక్షించేందుకు 2013లో ఆగాఖాన్ ట్రస్ట్ చేపట్టిన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. సుమారు 106 ఎకరాల విస్తీర్ణంలోని నిర్మాణాలను గుర్తించి, వాటికి పూర్వవైభవాన్ని చేకూర్చిన ఆగాఖాన్ ట్రస్ట్ ప్రతినిధులను, సాంకేతిక నిపుణులను రేవంత్‌రెడ్డి అభినందించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రపంచ పర్యాటకులకు తెలంగాణను ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. గోల్కొండ టూంబ్స్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసిన ఆగాఖాన్ ట్రస్ట్‌కే వాటి నిర్వహణ బాధ్యతలూ అప్పగించాలని కోరారు.

## జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారు

-మొదటిపేజీ తరువాయి

చెప్పానని వివరించారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆమనగల్లులో డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**నేను నల్లమల బిడ్డనే..**

"నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే.. నా ఎదుగుదలకు దోహదం చేసిన కల్వకుర్తి, నల్లమలను ఎప్పటికీ మరచిపోలేను. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి.. వారి జీవితం.. సిద్ధాంతాలు చాలా ఆదర్శవంతం. జైపాల్ రెడ్డి అప్పటి స్పీకర్ మీరా కుమార్‌కు చెప్పి మూడ్ ఆఫ్ ది హౌస్‌తో తెలంగాణ ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్రానికి ఎవరు సీఎం అవుతారో చెప్పనందున 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. అప్పట్లో సీఎంగా జైపాల్ రెడ్డి పేరును ప్రకటించి ఉంటే తప్పక గెలిచేది. కానీ ఇప్పు డు కల్వకుర్తి మనిషిని సీఎంగా నేను వచ్చాను" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కుటుంబ సభ్యులతో కలిసి జైపాల్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి నివాళి**

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఉదయం నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే, నగరంలోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో నిర్వహించిన ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో కలిసి టూంబ్స్‌ను పరిశీలించారు. అక్కడ మొక్క నాటారు. కాగా, ఆగాఖాన్ ఫౌండేషన్ 2013లో కుతుబ్‌షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును చేపట్టింది.

**జైపాల్‌రెడ్డి స్వగ్రామానికి వరాల జల్లు..**

"నేను ఇక్కడి వాసిగా చెబుతున్నా. అప్పుడు మాట ఇచ్చినట్లుగా 100 పడకల ఆస్పత్రి, %=ఒదీ% రోడ్లకు రూ.180 కోట్లు, నిరుద్యోగులకు ఉపాధి కోసం %చీూజ% నుంచి రూ.10 కోట్లు, అమన్‌గల్ డిగ్రీ కళాశాలకు నిధులు, కల్వకుర్తి నియోజకవర్గంలో ఐదు హై లెవెల్ బ్రిడ్జిలు, మాడుగులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మాడుగుల మండలంలోని పాఠశాలలకు రూ. 10 కోట్లు, తండాల నుంచి మండల కేంద్రాలకు %దీ% రోడ్లకు నిధులు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి %దీ% రోడ్లకు, %న్ణ% -, శ్రీశైలం %చీఎ% నాలుగు రోడ్లు. నేను చదివిన తాండ్ర %గ్రూూ% పాఠశాలకు 5 కోట్లు.. ఆగస్టు 1 న స్కిల్ యునివర్సిటీ ముచ్చర్లలో ఏర్పాటు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ రూ.100 కోట్లతో ఏర్పాటు చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రహదారులను నాణ్యతతో నిర్మిస్తాం మంత్రి పొంగులేటి



**ఖమ్మం, శుభ తెలంగాణ :** రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో సుమారు రూ.2.5 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కిష్టాపురం- తురకగూడెం, తురకగూడెం- చితల్‌తండా రహదారుల నిర్మాణాలకు, పాలేరులో సైడ్‌డ్రైన్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 37మందికి రూ.8.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగడ్ల నర్సింహారావు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆదివారం జుజ్జుల్‌రావుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, బోడా మంగీలాల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యకి చిట్కాల పరిష్కారమా?

తాజా బడ్జెట్టులో, నిరుద్యోగుల కోసం, లక్షా 7 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్టు కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించింది! ఎందుకూ? రకరకాల పరిశ్రమలలో, ప్రైవేటు రంగంలో, దాదాపు 50 లక్షల కొత్త ఉద్యోగాలు దొరికేలా! 'ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింద'ని పత్రికలు కూడా ప్రకటించాయి! కానీ, ఆ రకపు కేటాయింపులు, 'నిరుద్యోగం' అనే రాకాసి వ్యాధిని ఏ మాత్రం తగ్గించవని బైట వున్న లెక్కలు చెపుతున్నాయి. ఇప్పటికే, పని చేసే సామర్థ్యం వుండీ, పని దొరకనీ, 28 కోట్ల మంది నిరుద్యోగులు వున్నారని ఆ లెక్కలే చెబుతున్నాయి. అంతేకాదు. ఇంకా, ప్రతీ సంవత్సరం, 2 కోట్ల 40 లక్షల మంది, అప్పటికి పెరిగిన యువతీ యువకులు, ఉద్యోగాల కోసం కొత్తగా తయారవుతున్నారు. ఇటువంటి స్తితిలో, ప్రభుత్వం, అది ఏ పార్టీ ప్రభుత్వం అయినా, ప్రకటించే బడ్జెట్టు కేటాయింపులు ఏ మాత్రమూ సరిపోయేవి కావు. ఈ నిరుద్యోగ సమస్య గురించి, ప్రభుత్వమూ పారిశ్రామికవేత్తలూ, ఆర్థికవేత్తలూ, చేస్తున్న రకరకాల సూచనల్ని చూద్దాం. ముందుగా ఒక ఉదాహరణ! దేశంలోని అన్ని ప్రాంతాలనీ కలిపే రహదారుల్ని నిర్మిస్తే, కొన్ని లక్షలమందికి పని దొరుకుతుందనేది ఒక సూచన! కానీ, జరుగుతున్నది ఏమిటి? ఒకప్పుడు, ఒక్క రహదారి నిర్మాణానికి కొన్ని 'వందల మంది' అవసరం అయితే, ఇప్పుడు కొన్ని 'పదుల మందే చాలున'ని ఇప్పటి లెక్క! ఎందుకంటే, భారీ యంత్రాలనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు కాబట్టి! నేలని బాగా లోతుగా తవ్వే యంత్రాలూ (జె.సి.బి.లు)బీ రోడ్డు వెయ్యడానికి కావలసిన సిమెంటునీ, ఇసకనీ కలిపి తయారుచేసే కాంక్రీట్ మిక్చర్లూబీ రోడ్డుని చదును చేసే రోడ్డు రోలర్లూబీ నిర్మాణ సామగ్రిని తీసుకొచ్చే పెద్ద పెద్ద ట్రక్కులూ వంటివెన్నో భారీ యంత్రాలను ఉపయోగించడం వల్ల, కార్మికుల్ని తక్కువగా ఉపయోగిస్తున్నారు. ఒక పెద్ద వెడల్పు రహదారిలో, ఒక కిలోమీటరు రోడ్డు వెయ్యడానికి 20 మందిని మాత్రమే, 40 రోజుల్లో మాత్రమే పనిలో పెడతారని ఇప్పటి లెక్క! కాబట్టి, భారీ యంత్రాలను ఉపయోగించి, కార్మికులకు పనులే లేకుండా చేసే 'ప్రధానమంత్రీ గ్రామ్ సడక్ యోజన' అని ఎన్ని గొప్ప పేర్ల పథకాలు పెట్టినా, వాటిలో ఏ పథకమూ నిరుద్యోగం సమస్యని పెంచుతుందేగానీ తగ్గించదు. ఇప్పుడు బడ్జెట్టులో ఒక కొత్త పథకం పెట్టారు. కొత్తగా ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమల వారికి, డబ్బు రూపంలో కొంత ప్రోత్సాహకాలు అందించే పథకం. కొత్తగా ఉద్యోగాల్లో చేరినవారికి, ఒక నెల జీతాన్ని ప్రభుత్వమే మూడు వాయిదాల్లో ఇవ్వడం. ఎప్పటికప్పుడు సాంకేతికత (టెక్నాలజీ) మెరుగవుతూ వుంటుంది కాబట్టి, దానికి తగిన నైపుణ్యాన్ని నేర్చుకునే సమయంలో, ఆ నిరుద్యోగులకి కొంత డబ్బు ('స్టైపెండ్') ఇవ్వడం. నైపుణ్యాలు నేర్చుకున్న తర్వాత కూడా వారందరికీ ఉద్యోగాలు గ్యారంటీగా దొరుకుతాయో లేదో స్పష్టత లేదు. ఇక, ప్రతి ఏటా కొత్తగా ఉద్యోగాలు కావలిసిన '2 కోట్ల 40 లక్షల' మంది యువజనుల మాటేమిటి? ఎన్ని పథకాలు పెట్టినా, ఇప్పుడు వున్న పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్తలో నిరుద్యోగం అనేది సమాజానికి పుట్టుకతో ప్రారంభమైన రాచపుండు! దీనికి చిట్కా వైద్యాలెలా పని చేస్తాయి? 'లాభమే' లక్ష్యంగా గల ఈ ఆర్థిక విధానంలో, ఆ లాభాల్ని సంపాదించడానికి, పరిశ్రమల వాళ్ళు అనుసరించే




ఒక ప్రధానమైన పద్ధతి, 'ఉత్పాదకత' కోసం సాంకేతికతల్ని పెంచుకుంటూ పోవడం! సాంకేతికత అంటే, భారీ యంత్రాలనూ, ఆటోమేటిక్ యంత్రాలనూ నడుపుతూ తక్కువ మంది కార్మికులు, తక్కువ ఖర్చుతో, పెద్ద మొత్తంలో, 'సరుకుల్ని' ఉత్పత్తి చేసేలా చూడడం! ఈ మధ్య, 'కృత్రిమ మేధ'తో ('ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్') అంటే కంప్యూటరు సైన్స్‌ని ఉపయోగించి, మనుషులకున్న తెలివితో పోలుస్తూ, యంత్రాల్ని ఉపయోగించడం! ఈ మార్గంలో, కోట్ల కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు ఏర్పరిచే మార్గాలోచనే లేకుండా ఆ సంఖ్యని తగ్గించడానికి ప్రయత్నాలు ఎక్కువయ్యాయి! ఇదంతా ఎందుకు చెప్పుకుంటున్నామంటే, అసలు యంత్రాలే వద్దని కాదు. మానవుల మేధాశ్రమల వల్లా, శారీరక శ్రమల వల్లా తయారైన యంత్రాలు, మార్క్స్ 'కాపిటల్'లో చెప్పినట్టు, మానవుల "పని భారాన్ని తగ్గిస్తాయి. కానీ, పెట్టుబడి వాటిని ఉపయోగించినప్పుడు, అవి శ్రమ తీవ్రతను పెంచుతాయి." పెట్టుబడిదారుల సంపదని పెంచి, కార్మికుల్ని 'పరమ దరిద్రులుగా' ('పాపర్స్'గా) చేస్తాయి. పెట్టుబడి అన్నప్పుడు అది చిన్నస్తాయిదైనా, మధ్యస్తాయిదైనా, భారీ స్తాయిదైనా, సాధారణంగా పెట్టుబడిదారులు ఏదో స్తాయిలో యంత్రాలను ఉపయోగించడం, తక్కువమంది కార్మికులతో ఎక్కువ పనిచేయిస్తూ పరిశ్రమలు నడపడానికే! దాని ఫలితమే, నిరుద్యోగం రెట్లు మరింతగా పెరగడం. అది ఎలా జరుగుతుందో చూద్దాం: ఒక తివాచీల ఫ్యాక్టరీ, సంవత్సరానికి 6 కోట్ల పెట్టుబడితో పనిచేస్తోంది అనుకుందాం. యంత్రాలూ, ముడిపదార్థాలూ వగైరాల కోసం 3 కోట్లు. జీతాల కోసం 3 కోట్లు. ఈ జీతాలతో సంవత్సరానికి 100 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఒక మనిషికి సంవత్సర జీతం: 3 లక్షలు. ఇలా ఉండగా, కార్మికుల అవసరాన్ని సగానికి తగ్గించే కొత్త యంత్రం వచ్చినప్పుడు? జీతాలలోనించే 1 కోటీ, 50 లక్షల్ని తగ్గించి, దాన్ని తీసి, కొత్త యంత్రం కోసం అదనంగా పెట్టారు. కొత్త యంత్రం వల్ల 50 మంది కార్మికులు, అవసరం లేకుండా, అదనం ఐపోయారు. మిగిలిన 50 మంది కార్మికులతోనే గతంలో జరిగిన పని అంతా జరుగుతుంది. ఆ పెట్టుబడి, గతంలో: యంత్రాలూ, వగైరాలకు%-% 3 కోట్లూ ం జీతాలకు 3 కోట్లూగా ఉంటే, అదే ఇప్పుడు: యంత్రాలకు 4 కోట్ల, 50 లక్షలుగా పెరిగి ం కార్మికుల జీతాలకు 3 కోట్ల నించి, 1 కోటీ, 50 లక్షలుగా తగ్గిపోయింది! ఆ పెట్టుబడితో గతంలో: 100 మంది కార్మికులు పనిలో ఉంటే, దానితో ఇప్పుడు 50 మంది మాత్రమే పనిలో ఉన్నారు. ఇంకో 50 మంది నిరుద్యోగుల య్యారు. దీనికి పరిష్కారం, యంత్రాలు అనే 'ఉత్పత్తి సాధనాల' రూపంలో వున్న పెట్టుబడిని, శ్రమలు చేసే కార్మిక వర్గం స్వాధీనం చేసుకోవడమే! ఇది జరగాలంటే, చాలా పనులు జరగాలి. అన్నిటికంటే ముందు జరగవలిసింది: "పాలక వర్గాల రాజకీయ అధికారానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంస్తాపరంగా పురోగమించి వుండకపోతే, ఆ అధికారానికి వ్యతిరేకంగా నిరంతర ప్రచారం ద్వారానూ, పాలకవర్గాల విధానాల పట్ల శతృపూరిత వైఖరిని ప్రదర్శించడం ద్వారానూ, కార్మికవర్గానికి శిక్షణ ఇచ్చి తీరాలి. లేకపోతే, కార్మిక వర్గం పాలకవర్గాల చేతిలో ఆట వస్తువుగా వుండిపోతుంది."

# షర్మిల నుంచి వైసీపీకి ముప్పు

వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిన్నటి వరకూ జాతీయ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీకి హార్డ్ కోర్ సపోర్టర్ గా ఉన్నారు. స్పీకర్ అభ్యర్థిని నిలబెడితే అడగకుండానే మద్దతిచ్చారు. టీడీపీ, జనసేన ఉన్నందున ఎన్డీఏ కూటమికి మద్దతివ్వడం ఎందుకన్న ఆలోచన చేయలేదు. అంశాల వారీగా తమ మద్దతు బీజేపీకి ఉంటుందన్నారు. రెండు రోజుల కిందట విజయసాయిరెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిశారు. అయితే హఠాత్తుగా బుధవారం సీన్ మారిపోయింది. జగన్ కోసం ఇండీ కూటమి నేతలంతా తరలి వచ్చారు. మద్దతు పలికారు. అందరూ ఇండియా కూటమిలోకి రావాలని జగన్ కు ఆహ్వానం పలికారు. ప్రజాదర్బార్ ప్రారంభిస్తానని చెప్పిన రోజున జగన్ కాలు నొప్పికి చికిత్స కోసం అని బెంగళూరు వెళ్లిపోయారు. వారం రోజుల తర్వాత వినుకొండలో జరగి?న ఓ హత్య ఘటనను రాజకీయంగా మార్చేసి.. ఏపీలో అరాచకాలపై ఢిల్లీలో ధర్నా ప్రకటించేశారు. కలసి వచ్చే పార్టీలను కలుపుకుంటామని ప్రకటించారు. జగన్ ఢిల్లీలో ధర్నా చేయగానే ఇండీ కూటమి నేతలంతా ఒకరి తర్వాత ఒకరు వచ్చి మద్దతు పలికారు. అంటే. .. జగన్ ఢిల్లీలో ఉన్న సమయంలోనే ఇండీ కూటమిలో చేరికపై చర్చలు జరిగాయని ఆ ఫలితంగానే.. ఢిల్లీ ధర్నా ప్రణాళిక రూపుదిద్దుకుందని భావిస్తున్నారు. మొత్తంగా జగన్మోహన్ రెడ్డి బుధవారం నుంచి అనధికారికంగా ఇండీ కూటమి మిత్రపక్షంగా మారారు. పార్లమెంట్ సమావేశాలకు ము?ందు ఆల్ పార్టీ మీటింగ్‌లో విపక్షాలుక డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేసినట్లుగా ప్రచారం జరిగింది. ఇవన్నీ వైసీపీ ప్రణాళికా బద్ధంగా చేసుకుంటూ వచ్చిన రాజకీయం అనుకోవచ్చు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికిప్పుడు ఇండీ కూటమికి దగ్గరవడానికి కారణం షర్మిల అని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్నారు. వైఎస్ వారసురాలిగా ఆమె తనదైన రాజకీయం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో



రాయలసీమలో పలు చోట్ల వైసీపీ అభ్యర్థులు ఓడిపోవడానికి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లే కారణం. 2019 ఎన్నికల్లో అసలు కాంగ్రెస్ పోటీ చేసిందో లేదో ఎవరికీ తెలియదు. కానీ షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పోటీ చేయడంతో రాయల సీమలో ముస్లిం మైనార్టీలు, దళితుల ఓట్లు కాంగ్రెస్ వైపు వెళ్లాయి. జగన్మోహన్ రెడ్డి బీజేపీకి దగ్గరయ్యారని ఆ పార్టీతో అనధికారిక పొత్తులు పెట్టుకున్నాని నేరు?గానే షర్మిల విమర్శిస్తున్నారు. జీవితాంతం కాంగ్రెస్ తో ఉన్న వైఎస్‌కు.. బీజేపీతో నడుస్తున్న జగన్ రాజకీయ వారసుడు కాలేరని అంటున్నారు. అదే సమయంలో బీజేపీతో దగ్గరగా ఉన్నట్లుగా కనిపించడం వల్ల దళితులు, మైనార్టీలు జగన్ పై అసంతృప్తిగా ఉన్నారు. వారందర్నీ కాంగ్రె?స్ వైపు మళ్లించేందుకు షర్మిల తన వంతు ప్రయత్నాలను గట్టిగా చేస్తున్నారు. షర్మిల రాజకీయంలో జగన్ కన్నా షార్ప్ గా ఉన్నారని రాజకీయవర్గాలు ఇంతకు ముందే తేల్చాయి. ఆమెకు ప్రత్యేకంగా సలహాదారులు అవసరం లేదు.. స్క్రిప్ట్ అవసరం లేకుండా రాజకీయ ప్రసంగాలు ఇస్తున్నారు. సమస్యలపై చురుగ్గా స్పందిస్తున్నారు. బీజేపీతో వైసీపీ సంబంధాలు ఇలాగే కొనసాగితే.. దళిత , మైనార్టీ ఓటు బ్యాంక్ కాంగ్రెస్ వైపు వెళ్లిపోతుందని అంటున్నారు. అదే జరిగితే వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. మరో సారి అధికారంలోకి రావాలన్న కల నెలవేరదు. అందుకే జగన్ వ్యూహాత్మకంగా ఇండీ కూటమి వైపు మొగ్గుతున్నారని భావిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఇంత కాలం బీజేపీకి దగ్గరగా ఉండటానికి కారణం ఆయన వెనుక ఉన్న కేసుల లగేజీ అని ఎక్కువ మంది భావిస్తున్నారు. బీజేపీ కన్నెర్ర చేస్తే ఆయన బెయిల్ రద్దవుతుందని..కేసుల్లో విచారణ వేగం పుంజుకుంటుందని చెబుతారు. అంతేనా వివేకా హత్య కేసులో సీబీఐకి ఇంకా ఫ్రీ హ్యాండ్ ఇస్తే ఆయన పేరు కూడా బయటకు వచ్చే ప్రమాదం ఉందని చెబుతారు. ఇక అధికారం పోయినందున టీడీపీ ప్రభుత్వం ఇసుక, లిక్కర్ స్కాంలతో పాటు జరిగిన అనేక ఆర్థిక అవకతవకల్ని వెలికి తీసేందుకు రెడీ అవుతోంది. తమ పార్టీని భూస్థాపితం చేస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అలాంటివి ఏదో ప్రణాళికలు ఉన్నాయని జగన్ గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీతో దగ్గరగా ఉండటం కన్నా.. ఇండీ కూటమికి దగ్గరవడం వల్ల.. వచ్చే పరిణామాలను ఎదుర్కోవచ్చని అనుకుంటున్నారని భావించవచ్చు. ఆయా పార్టీలు తనకు మద్దతివవడంతో పాటు ప్రజల్లో సానుభూతి కూడా వస్తుందని అనుకుంటున్నారని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. భారీ ఓటమితో భవిష్యత్ లో తాను ఎదుర్కోబోయే గడ్డు పరిస్థితులపై జగన్ మోహన్ రెడ్డికి అవగాహన ఉంది. వాటిని ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నరని అనుకోవచ్చు.

## ఢిల్లీ ఘటనపై సీఎం రేవంత్ ఆరా



**హైదరాబాద్, శుభ తెలంగాణ:** ఢిల్లీలో భారీ వర్షాలకు సివిల్స్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మృతిచెందారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని సీఎం అన్నారు. తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణకు చెందిన విద్యార్థులు ఎవరైనా ఉన్నారో అని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో సీఎం రేవంత్ మాట్లాడారు. ఘటన వివరాలు, తెలంగాణ వాసులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. మృతుల్లో ఎవరైనా రాష్ట్ర వాసులంటే బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాసులు ఎవరూ లేరని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు.

**రేవంత్ ఆదేశాలు**

మృతుల్లో తానియా సోని బీహార్ రాష్ట్రానికి చెందిన యువతి అని, ఆమె తండ్రి విజయ్ కుమార్ సింగరేణి సంస్థలో సీనియర్ మేనేజర్‌గా మంచిర్యాలలో పని చేస్తున్నారని ముఖ్యమంత్రికి రెసిడెంట్ కమిషనర్ తెలిపారు. విజయ్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. తానియా సోని మృతదేహాన్ని బీహార్ తరలించ డానికి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారని రెసిడెంట్ కమిషనర్ చెప్పారు. వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రెసిడెంట్ కమిషనర్ ఉప్పల్ తెలిపారు.

**పోలీసులు తక్షణ చర్యలు**

మరోవైపు.. సెంట్రల్ ఢిల్లీలోని ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించడం, అభ్యర్థులు ఆందోళనలకు దిగడంతో పోలీసులు తక్షణ చర్యలకు దిగారు. స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేట ర్‌ను ఆదివారం నాడు అదుపులోనికి తీసుకున్నారు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్, బిల్డింగ్ మేనేజిమెంట్, ఆ ప్రాంతంలో డ్రైనేజ్ మేనేజిమెంట్‌కు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సెంట్రల్ ఎం.వర్ష వర్ధన్ తెలిపారు. బీఎన్ఎస్‌లోని సెక్షన్ 105, 106(1), 115(2), 35 కింద కేసులు పెట్టామని, ఇంతవరకూ కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను నిర్బంధంలోకి తీసుకుని తదుపరి విచారణ జరుపుతున్నామని చెప్పారు.

**పోస్టుమార్టం కోసం ఏర్పాట్లు..**

ఓల్డ్ రాజేంద్రనగర్ కోచింగ్ సెంటర్‌లో వరద పోటెత్తి మరణించిన అభ్యర్థులు ముగ్గురిని పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరిని ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లాకు చెందిన శ్రేయా యాదవ్, మరొకరిని తెలంగాణకు చెందిన తాన్యా సోని, మూడో వ్యక్తిని కేరళలోని ఎర్నాకుళంకు చెందిన నెవిన్ డాల్విన్‌గా గుర్తించారు. ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ నుంచి ముగ్గురు అభ్యర్థుల మృతదేహాలను వెలికితీశారు. ముగ్గురునీ గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం తెలియజేసినట్టు డీసీపీ తెలిపారు. అభ్యర్థుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి పంపారు.

**అభ్యర్థుల ఆందోళన...**

కాగా, అభ్యర్థుల మృతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలకు దిగిన విద్యార్థులను అడిషనల్ డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ ఆదివారం ఉదయం కలిసి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందారని, ఏ విషయాన్ని తాము దాచిపెట్టమని, చట్టబద్ధంగా అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని, విచారణ జరుగుతోందని చెప్పారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, ఐఏఎస్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ బాధ్యతారాహిత్యంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్ సైతం ఘటనా స్థలికి వెళ్లి అభ్యర్థుల ఆందోళనలకు సంఘీభావం ప్రకటించారు.

## రేవంత్ లో రెండో యాంగిల్

**హైదరాబాద్ , శుభ తెలంగాణ:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో ఎన్నడూ చూడని రెండో యాంగిల్ కాంగ్రెస్ నేతలకు షాకిస్తోంది. అధికారం చేపట్టి తొలి రోజు నుంచి సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో చాలా క్లోజ్‌గా వ్యవహరిస్తూ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఈ మధ్య సహచరులపై రుసరుసలాడుతున్నారని గాంధీభవన్ టాక్. ఏడు నెలలుగా ప్రభుత్వాన్ని నడుపుతున్న సీఎం? ఎప్పుడూ సహచరులతో చాలా స్నేహ సంబంధాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజా ప్రభుత్వంగా చెబుతూ మంత్రులకు ప్రాధాన్యమివ్వడంతో పాటు.. ఎమ్మెల్యేలు, ఎంపీలను కూడా బాగా ప్రోత్సహించేవారు. కానీ, ఈ మధ్య సీఎంలో కాస్త మార్పు కనిపిస్తోందంటున్నారు.కొందరు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తిగా ఉన్న సీఎం.. వారికి క్లాస్ తీసుకున్నట్లు సమాచారం. కొందరికి చీవాట్లు పెట్టిన సీఎం.. ఇకపై సీరియస్‌గా పని చేయాలని మాస్ వార్నింగ్ ఇవ్వడం కాంగ్రెస్ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది. అందరితో ఫ్రెండ్లీగా మాట్లాడే సీఎం ఒక్కసారిగా సీరియస్ కావడంతో నేతలు కూడా అవాక్కయారట. ప్రభుత్వ మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారని.. ప్రతి దానికి సీఎంగా తానే మాట్లాడాల్సి రావడం మంచిది కాదని సహచర మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారట సీఎం రేవంత్‌రెడ్డి. కొందరు మంత్రుల శాఖలపై ఆరోపణలొచ్చినా కూడా స్పందించకపోవడమేంటని నిలదీశారట సీఎం. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేసే విమర్శలపై ఎమ్మెల్యేలు మాట్లాడకుండా మౌనంగా ఉండటమేంటని సీఎం క్లాస్ తీసుకోవడంతో వారంతా కంగుతిన్నారంటున్నారు. కొద్ది రోజులుగా ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థి, నిరుద్యోగుల అంశాన్ని బేస్ చేసుకొని బీఆర్ఎస్ నేతలు ప్రతిరోజూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి సైతం ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు టాక్స్ వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని మంత్రులపై ప్రతిరోజూ ఆరోపణలు చేస్తున్నా? మంత్రులు, ప్రభుత్వ విప్‌లు ఎవరూ పట్టించుకోవడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారట. ప్రతిరోజూ ప్రభుత్వంతోపాటు మంత్రులను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నా, ప్రత్యర్థులను లైట్‌గా తీసుకోవడంపై సీఎం క్లాస్ పీకినట్లు సమాచారం. సోషల్ మీడియాలో సైతం ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తుంటే ఇంతమంది ఎమ్మెల్యేలు ఉండి కూడా కౌంటర్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని సీఎం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలను సచివాలయానికి పిలిపించుకొని మాట్లాడిన సీఎం.. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కోలేకపోవడంపైనే క్లాస్ పీకినట్లు చెబుతున్నారు.

# మహిళల్లో కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు కనిపించే లక్షణాలివే!



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే దాని లక్షణాలు కనిపించవు. కానీ శరీరంలో మార్పులు లేదా కొన్ని సమస్యలే దీని లక్షణాలు అంటున్నారు నిపుణులు. మహిళలు 40 ఏళ్ల తర్వాత అధిక కొలెస్ట్రాల్‌తో సమస్యలను ఎదుర్కొంటారు. కొలెస్ట్రాల్ స్టికీ రూపంలో ధమనులలో జమ అవుతుంది. ముఖ్యంగా 40 ఏళ్ల తర్వాత మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో మహిళలు ఒత్తిడితో పాటు అనేక శారీరక మార్పులకు గురవుతుంటారు. మెనోపాజ్, కండరాల మార్పులు, మానసిక స్థితి ఇలా అనేక మార్పులు జరుగుతాయి. ఇవన్నీ శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి పరిస్థితిలో శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే ఈ క్రింది లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. చాలా సార్లు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు దాని ప్రభావం కళ్లపై కూడా కనిపిస్తుంది. కొలెస్ట్రాల్ కారణంగా దృష్టి మసకబారవచ్చు లేదా దృష్టి క్రమంగా తగ్గిపోయి పూర్తిగా అదృశ్యం కావచ్చు. అందువల్ల కంటి చికాకు, ఎరుపు, అలసట వంటి సందర్భాల్లో వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.అధిక కొలెస్ట్రాల్ అత్యంత సాధారణ లక్షణం కాళ్ళలో నొప్పి. కాళ్ల నొప్పికి ప్రధాన కారణం కొలెస్ట్రాల్ కారణంగా కాళ్లలో రక్తనాళాలు అడ్డుపడటం లేదా కుంచించుకుపోవడం. ఇటువంటి పరిస్థితిలో మహిళలు నడిచేటప్పుడు లేదా శారీరక శ్రమ చేసినప్పుడు వారి కాళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. సాధారణ నడకతో కూడా కాళ్ల నొప్పి సమస్య మొదలవుతుంది.

కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కొందరికి బాగా చెమట పట్టడం మొదలవుతుంది. మొత్తం శరీరానికి ఆక్సిజన్ సరిగ్గా అందకపోవడం వల్ల ఇది జరుగుతుంది. ఆక్సిజన్ లేకపోవడానికి కారణం రక్త ప్రసరణలో అవరోధం. చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల అనేక రక్త నాళాలలో అడ్డంకికి కారణమవుతుందని వైద్యులు చెబుతున్నారు. నిద్రపోతున్నప్పుడు ఎక్కువగా చెమటలు పడుతూ ఉంటే మీ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం మంచిది. కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు రక్త నాళాలు కూడా ప్రభావితమవుతాయి. కొలెస్ట్రాల్ గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులలో నిక్షిప్తం చేయబడి, రక్త ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది.

## ఐస్‌క్రీమ్ తిన్న తర్వాత పొరపాటున కూడా వీటిని అస్సలు తినకండి?



చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే పదార్థాలలో ఐస్ క్రీమ్ కూడా ఒకటి. ముఖ్యంగా వేసవికాలం వచ్చింది అంటే చాలు ఐస్ క్రీమ్లు తెగ తినేస్తూ ఉంటారు. అయితే ఐస్ క్రీమ్లు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు అని వైద్యులు ఎంత చెప్పినా కూడా చాలామంది అలాగే తింటూ ఉంటారు. ఇక ఐస్ క్రీమ్ లలో కూడా రకరకాల ఫ్లేవర్ లు ఉంటాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఒకవేళ మీరు ఐస్ క్రీమ్ తింటే కనుక కొన్ని రకాల ఆహార పదార్థాలకు తప్పకుండా దూరంగా ఉండాలని చెబుతున్నారు. ముఖ్యంగా ఐస్ క్రీం తిన్న వెంటనే కొన్ని రకాల ఫుడ్స్ అసలు తీసుకోకూడదట. మరి ఐస్ క్రీమ్ తిన్నప్పుడు ఎలాంటి ఫుడ్స్ కి దూరంగా ఉండాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఐస్ క్రీమ్ తిన్న తర్వాత వేడి పానీయాలకు దూరంగా ఉండటం మంచిది. ముఖ్యంగా టీ, కాఫీ, గ్రీన్ టీ ఇలాంటివే తాగడం వల్ల కడుపునొప్పి వాంతులు విరోచనాలు వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఐస్ క్రీమ్ తిన్న తర్వాత పుల్లటి పండ్లను అసలు తినకూడదట. ఎందుకంటే సిట్రస్ పండ్లలో ఉండే విటమిన్ యాసిడ్లు పొట్టలోని ఐస్ క్రీమ్ తో కలిసి గ్యాస్, అజీర్ణం వంటి వాటికీ కారణం అవుతాయని చెబుతున్నారు. అలాగే ఐస్ క్రీమ్ తిన్న తర్వాత ఎప్పుడు వేయించిన ఆహార పదార్థాలను తినకూడదట. ఇలా ఐస్ క్రీమ్ తిన్న తర్వాత వేయించిన ఆహార పదార్థాలు తినడం వల్ల కడుపులో ప్రతీకూల రసాయన ప్రతి చర్యలకు కారణం అవుతుందట. దీంతో మరిన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అలాగే ఐస్ క్రీమ్ తిన్న తర్వాత చాక్లెట్స్ వంటివి తినడం చేయకూడదట. అలాగే ఐస్ క్రీమ్ తిన్న తర్వాత ఆల్కహాల్ సేవించడం వల్ల అవాంతులు విరోచనాలు,తల తిరగడం వంటి సమస్యలు వస్తాయట

## గుడ్లను సూపర్ ఫుడ్ అని ఎందుకు అంటారు?

మీ బ్రేక్‌ఫాస్ట్ ప్లేట్‌లో ఉండే గుడ్లు మీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా? గుడ్డులో ఉండే ఈ ముఖ్యమైన అంశాలు మన శరీరంలోని వివిధ భాగాలను ఆరోగ్యంగా , బలంగా ఉంచుతాయి. గుడ్డు చౌకగా , సులభంగా లభించే సూపర్ ఫుడ్. అన్ని వయసుల వారికి గుడ్లు మంచివి. మీరు ఫిట్‌నెస్‌ను ఇష్టపడుతున్నా లేదా మీ రోజువారీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలనుకున్నా, గుడ్లను ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలి. గుడ్లలో ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయని ఎగ్స్ న్యూట్రిషన్ సహ వ్యవస్థాపకుడు అభిషేక్ నేగి చెప్పారు. ఒక పెద్ద గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, ఇది కండరాల బలానికి అవసరం. గుడ్లు మీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకోండి..విటమిన్లు , ఖనిజాల నిధి : గుడ్లలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు , అనేక ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్డు పచ్చసొనలో చాలా ప్రోటీన్లు ఉంటాయి. ఇది చాలా పోషకాలను కలిగి ఉంటుంది, ఇది ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థ : గుడ్లలో సెలీనియం , ప్రోటీన్లతో పాటు విటమిన్లు ఎ, డి, ఇ , బి12 పుష్కలంగా ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడతాయి.బరువు తగ్గడం : గుడ్లు తినడం వల్ల ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది, దీని వల్ల మీరు తక్కువ కేలరీలు తీసుకుంటారు. గుడ్డులో సరైన మొత్తంలో ప్రోటీన్ ఉంటుంది, ఇది మీ పొట్టను చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది , బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రోటీన్: గుడ్డు పచ్చసొనలో 2.7 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, ఇది మన కండరాలను పెంచడంలో , బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. శరీర కండరాలకు ప్రోటీన్ చాలా ముఖ్యమైనది. లుటిన్: లుటిన్ మన మెదడు అభివృద్ధికి , మన జ్ఞాపకశక్తికి పదును పెట్టడానికి సహాయపడుతుంది.విటమిన్ డి: ఎముకల దృఢత్వానికి విటమిన్ డి అవసరం. ఇది ఎముకలను ఆరోగ్యంగా , బలంగా ఉంచుతుంది. విటమిన్ ఎ: విటమిన్ ఎ మన కంటి చూపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్: ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె జబ్బులను నివారించడంలో , మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.



## వ్యాయామం చేయలేకపోతున్నారా?



మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీ ఆహారం నుండి సాధారణ వ్యాయామం వరకు ప్రతిదీ చాలా ముఖ్యమైనది. కానీ నేటి బిజీ లైఫ్‌లో చాలా తక్కువ మంది మాత్రమే వ్యాయామం, యోగా చేయగలుగుతారు. ఇటువంటి పరిస్థితిలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా రెట్లు పెరుగుతుంది. మీరు కూడా మీ బిజీ లైఫ్‌లో వ్యాయామం, యోగాకు సమయం కేటాయించలేకపోతే ఈ అలవాటును అలవర్చుకోండి. ఈ అలవాటు ప్రతిరోజూ మెట్లు ఎక్కడం. రోజూ అంటే రోజులో ఏ సమయంలోనైనా మెట్లు ఎక్కడం అలవాటు చేసుకోవడం ద్వారా మీరు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఒక్క అలవాటు మిమ్మల్ని వ్యాధుల నుండి విముక్తి చేయడమే కాకుండా మీ గుండె, కండరాలను ఫిట్‌గా ఉంచుతుంది.

మెట్లు ఎక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. మెట్లు ఎక్కడం గుండెకు అద్భుతమైన వ్యాయామం. ఇది హార్ట్ బీట్ పెరగకుండా నిరోధిస్తుంది. క్రమం తప్పకుండా మెట్లు ఎక్కడం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది. ఏ వ్యక్తి అయినా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలంటే బలమైన కండరాలను కలిగి ఉండటం చాలా ముఖ్యం. మీరు జిమ్‌కు వెళ్లలేకపోతే మెట్లు ఎక్కడం, దిగడం ద్వారా మీ కండరాలను బలోపేతం చేయవచ్చు. ఇది స్టామినాను పెంచుతుంది. కండరాలు కూడా టోన్ అవుతాయి. మీరు బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడుతుంటే మెట్లు ఎక్కడం మీకు ఉత్తమ వ్యాయామం అని నిరూపించవచ్చు. ఇది కేలరీలను తగ్గించడంతో పాటు జీవక్రియను కూడా పెంచుతుంది. దీంతో ఊబకాయం తగ్గి జీర్ణశక్తి మెరుగుపడుతుంది.క్రమం తప్పకుండా మెట్లు ఎక్కడం, దిగడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇది మిమ్మల్ని మానసికంగా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

మెట్లు ఎక్కడం, దిగడం వల్ల ఎముకలతో పాటు కండరాలు కూడా బలపడతాయి. ఇది ఎముకల సాంద్రతను పెంచుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి వంటి ఎముక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## సబ్జా నీరు తాగితే జుట్టు పెరుగుతుందా?



సబ్జా గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా వేసవి కాలంలో సబ్జా గింజలు ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. కొంతమంది రాత్రి సమయంలో సబ్జా గింజలను నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటిని తాగుతూ ఉంటారు. సబ్జా గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు కూడా చెబుతున్నారు. అయితే సబ్జా గింజలు తీసుకుంటే జుట్టు పెరుగుతుందా? ఈ విషయం గురించి నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది జుట్టురాలే సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. అలాంటి వారు రోజూ ఉదయాన్నే పరగడుపున ఈ సబ్జా నీటిని తాగడం అలవాటు చేసుకుంటే కచ్చితంగా వారి జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. అయితే ఈ నీటిలో కొద్దిగా తేనె, నిమ్మరసం కలుపుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. ఒక గ్లాసు వాటర్ లో ముందుగా ఒక స్పూన్ సబ్జా గింజలను వేయాలి. వాటిని కనీసం 30 నిమిషాల పాటు నాననిచ్చి ఆ తర్వాత ఆ నీటిలో ఒక స్పూన్ తేనె, అరచెక్క నిమ్మరసం పిండుకొని తాగితే సరిపోతుందట. ఇలా తరచుగా తాగితే ఒంట్లో వేడి తగ్గడం మాత్రమే కాకుండా జుట్టు కూడా ఒత్తుగా పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే పోషకాలు అధికంగా ఉండే ఈ సబ్జా గింజలు కొంచెం గట్టిగానే ఉంటాయి. అందుకే నీటిలో నానబెట్టిన తర్వాత తీసుకోవాలని చెబుతున్నారు. ఈ గింజల్లో ఫైబర్ ,ప్రోటీన్లు అధికంగా ఉంటాయి..అవి సంతృప్తిని ప్రోత్సహిస్తాయి. అలాగే బరువు తగ్గడంలో సహాయపడతాయట. చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయట.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.





(శుభ తెలంగాణ/ మల్కాజిగిరి పార్లమెంట్ )

ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం లో రామంతపూర్, హబ్సిగూడ, నాచారం డివిజన్లోలోని ఆలయాలను సందర్శించిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెడ్డి,మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో మరియు ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్థించడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ఘనంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మా రెడ్డి లను సత్కరించి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ ప్రెసిడెంట్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా విక్రయిస్తున్న ఔషధ దుకాణాలపై డిసిఏ దాడులు.....

**ముసారంబాగ్ లో ఒక మందుల షాపును గుర్తించిన అధికారులు..**

**తనిఖీలు చేయగా 3.5 లక్షల విలువైన మందులు లభ్యం...**



**(హైదరాబాద్/శుభ తెలంగాణ)** డ్రగ్స్ లైసెన్స్ లు లేకుండా మందులు విక్రయిస్తున్న మందుల దుకాణల పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డి సి ఏ) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాదులోని ముసారంబాగ్ లో శనివారం ఒక మెడికల్ దుకాణంలో సోదాలు నిర్వహించగా డ్రగ్స్ లైసెన్స్ లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు తెలిసిందని డిసిఏ డిజి కమలహాసన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 3.5 లక్షల విలువైన 19 రకాల మందులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా శేరిలింగంపల్లి మండలం లోని నల్లగండ్లలో ఒక నకిలీ క్లినిక్ ను గుర్తించినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఈ సోదాలు విషయం వెలుగులోకి వచ్చిందని 8వేలు విలువ చేసే మొత్తం 18 రకాల యాంటీబయాటిక్ మందులను స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత



**(ఉప్పల్/శుభ తెలంగాణ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా ఆషాడ బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించారు. కార్యక్రమం అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఈరోజు అమ్మవారికి బోనం సమర్పించి చిల్కానగర్ డివిజన్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి ఉండాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో వర్షాలు పడాలని , తెలంగాణ రాష్ట్ర జాతిపిత కేసిఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రులు హరీష్ రావు, ముఖ్యంగా ఉప్పల్ నియోజరుపుకోవడానికిజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వాణి శ్రీకాంత్ లావణ్య, సౌగంద్ , కుమార్, గౌతమ్ ,సాయి రామకృష్ణ, శ్రీ చరణ్, సాయి అక్షయ్, సమీక్ష, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్, బాలు గౌడ్, బంటి గౌడ్, మార్క శీను, గణేష్, మహమూద్, బ్యాంకు కాలనీ ఆలయ కమిటీ సభ్యులు మనోజ్ శ్రీనివాస్ శేఖర్ వెంకటేశం గుప్తా విజయ్ గుప్తా మొదలగు వారు పాల్గొన్నారు.ఖ

# కొరకురాని కొయ్యగా ఏలేటీ

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** బీజేపీ అంటే క్రమశిక్షణకు మారు పేరు. పార్టీ పరంగా ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. ముందుగా వివిధ స్థాయిల్లో చర్చించాలి. ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లాలి. అక్కడి నుంచి గ్రీన్‌సిగ్నల్ వస్తేనే ముందుకువెళ్లాలి. రాష్ట్ర స్థాయి అంశాలైతే రాష్ట్ర పార్టీ చీఫ్ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. పార్టీలో ఏ స్థాయి లీడర్ అయినా ఈ పద్ధతి పాటించాల్సిందే. ఐతే బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాత్రం ఈ పద్ధతిని పాటించడం లేదట? తనకు తోచినది? తెలిసినది పార్టీ వేదికలపై బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారట. బీజేఎల్పీ లీడర్‌గా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలపై పార్టీకి సమాచారం ఉండకపోవడంతో కమలనాథులు గందరగోళం ఎదుర్కొంటున్నారట. పార్టీ పరంగా మహేశ్వర్‌రెడ్డిని సమర్థించాలా? తమకు సమాచారం ఇవ్వకపోవడాన్ని సీరియస్‌గా తీసుకోవాలో తేల్చుకోలేకపోతున్నారట బీజేపీ పెద్దలు. ముఖ్యంగా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుంటున్న మహేశ్వర్‌రరెడ్డి దూకుడు చూపుతున్నారు. అయితే పార్టీకి సమాచారమివ్వకుండా? తను సేకరిస్తున్న సమాచారాన్ని అత్యంత రహస్యంగా ఉంచుతుండటం వల్ల మహేశ్వర్‌రెడ్డి తన సొంత అజెండా అమలు చేస్తున్నారా? అనే అనుమానాలను రేకెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒంటరి పోరాటం చేస్తున్న మహేశ్వర్‌రెడ్డికి ఏమైనా రహస్య అజెండా ఉందా? అని బీజేపీ నేతలే ఆరా తీస్తుండటం చర్చనీయాంశంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందే బీజేపీలోకి వచ్చిన మహేశ్వర్‌రెడ్డి? నిర్మల్ ఎమ్మెల్యేగా గెలిచారు. బీజేపీలోకి కొత్తగా వచ్చినా.. ఆయన సీనియారిటీ, వాగ్దాటి, సామాజిక నేపథ్యం వంటివి పరిగణలోకి తీసుకుని బీజేఎల్పీ లీడర్‌గా అవకాశమిచ్చింది పార్టీ. అయితే పార్టీ శాసనసభాపక్ష నేతగా ఆయన పలు సంచలన ఆరోపణలు చేస్తూ? ఎప్పటికప్పుడు వార్తల్లో వ్యక్తిగా మారిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత



రాహుల్‌గాంధీని టార్గెట్ చేస్తూ ఆర్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు మహేశ్వర్‌రెడ్డి. ఈ విమర్శలు బాగా వైరల్ అవడంతో పార్టీలో ఆయనకు మంచి గుర్తింపే లభించింది. ఐతే, అప్పట్లో పార్లమెంట్ ఎన్నికలు ఉండటంతో పార్టీ కూడా ఈ విమర్శలను బాగా వాడుకుంది. సాక్ష్యాత్తూ ప్రధాని సైతం ఆర్ ట్యాక్స్ అంటూ విమర్శలకు దిగేలా చేసింది. ఐతే ఆ తర్వాత నుంచి మహేశ్వర్‌రెడ్డి విమర్శల దాడి సొంత పార్టీకి కూడా అర్థం కావడం లేదంటున్నారు. విపక్షంలో ఉన్నారు కదా అని మహేశ్వరరెడ్డి విమర్శలను కాంగ్రెస్ లైట్‌గా తీసుకుంటే? ప్రధాన ప్రతిపక్ష పాత్రను తమ స్థానంలో బీజేపీఎల్పీ నేత కనిపిస్తుండటంతో బీఆర్ఎస్ కూడా షాక్‌కు గురవుతోందట. ఇదే సమయంలో పార్టీలో కనీస సమాచారం లేకుండా? తన రహస్య అజెండాను అమలు చేస్తున్నారని బీజేపీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయిప్రధానంగా ఫ్లోర్‌లీడర్‌గా ఎమ్మెల్యేలను సమన్వయం చేసే బాధ్యత మహేశ్వర్ రెడ్డిపైనే ఉంటుంది.. దీనికి రాష్ట్ర అధ్యక్షుడి సాయం కుడా తీసుకోవాల్సి ఉంటుంది. ఐతే ఈ పనిని పెద్దగా పట్టించుకోని మహేశ్వర్‌రెడ్డి? తాను టార్గెట్ చేసిన నేతలు, వారి కంపెనీలపై విమర్శలకు దిగుతుండటమే చర్చనీయాంశంగా మారింది. ఇలా ఆయన చేస్తున్న విమర్శలు పార్టీని సైతం ఇరకాటంలో పెడుతున్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలతోపాటు.. పార్టీకి కూడా సమాచారం ఇవ్వకుండా స్వయంగా నిర్ణయాలు తీసుకోవడంపై విమర్శలు ఎదుర్కొంటున్నారు మహేశ్వర్‌రెడ్డి. దీంతో ఎమ్మెల్యేలు, పార్టీ, మహేశ్వర్‌రెడ్డికి మధ్య సఖ్యత లేదన్న ప్రచారం మొదలైంది. బీజేపీలోకి కొత్తగా రావడంతో మహేశ్వరరెడ్డి స్టైల్ ఎవరికీ అర్థం కావడం లేదని? వాస్తవానికి ఆయన ఎప్పుడూ డిఫరెంట్‌గా నడుస్తుంటారనే చెబుతున్నారు పరిశీలకులు. బీజేపీకన్నా ముందు కాంగ్రెస్‌లో పనిచేసిన మహేశ్వరరెడ్డి? అప్పట్లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డితో తీవ్రంగా విభేదించే వారు. రేవంత్‌కు వ్యతిరేకంగా గ్రూపు రాజకీయాలు నడిపి హీట్ పుట్టించే వారు. అప్పట్లో మహేశ్వర్‌రెడ్డితో ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సన్నిహితంగా మెలిగేవారు. వీరి గ్రూపులో మొత్తం 9 మంది ఉండగా, అందులో మహేశ్వర్‌రెడ్డి తప్ప మిగిలిన వారంతా కాంగ్రెస్‌లో ఉండిపోయారు. దీంతో తన చిరకాల ప్రత్యర్థిగా సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకున్నారని భావించినా?. ఇప్పుడు తనకు ఒకప్పటి సహచరులైన భట్టి, ఉత్తమ్‌లను టార్గెట్ చేస్తూ బీ టాక్స్, యూ టాక్స్ అంటూ విమర్శలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఇలా వరుసగా మంత్రులపై ఆరోపణలు గుప్పిస్తున్న మహేశ్వర్‌రెడ్డి తాజాగా మరో మంత్రి పొంగులేటిని టార్గెట్ చేయడం చర్చకు దారితీసింది. ఐతే మహేశ్వర్‌రెడ్డి తీసుకునే నిర్ణయాలు ఏవీ పార్టీ దృష్టికి వెళ్లడం లేదని చెబుతున్నారు. ఆయన రహస్య అజెండాతోనే కాంగ్రెస్‌పై ఆరోపణలు సంధిస్తున్నారని కమలనాథులు అనుమానిస్తున్నారు. ఆ రహస్య అజెండా ఏంటా? అని ఆరా తీస్తున్నారు. తన నియోజకవర్గానికి నిధులు సాధించుకోడానికే వరుసగా మంత్రులను టార్గెట్ చేస్తున్నారా? లేక బీజేఎల్పీ నేతగా పార్టీలో పట్టు పెంచుకోడానికి.. ప్రజలను ఆకట్టుకోడానికి? వన్ అండ్ ఓన్లీ? అనే సంకేతాలు పంపుతున్నారా? అన్న చర్చ జరుగుతోంది.

## డేంజర్ లో దానం....

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ పై ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన దానం నాగేందర్ ఆ తర్వాత అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ టికెట్ పై పోటీ కూడా చేశారు. ఒక పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేకు మరో పార్టీ టికెట్ ఇవ్వడంపైనా అప్పుడు చర్చ జరిగింది. పార్టీ మారిన ఎమ్మెల్యే దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్పీకర్‌ను కూడా కలిశారు. వీరితోపాటు బీజేపీ కూడా ఇదే డిమాండ్‌ను మరింత సీరియస్‌గా చేస్తున్నది. బీజేఎల్పీ మహేశ్వర్ రెడ్డి ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే హైకోర్టు ఆయన దాఖలు చేసిన పిటిషన్ పై కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని ఆయన స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. కానీ, తన ఫిర్యాదును స్పీకర్ స్వీకరించలేదని, తన ఫిర్యాదును స్పీకర్ స్వీకరించేలా ఆదేశించాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ధర్మాసనం ఈ రోజు కూడా ఈ పిటిషన్ పై వాదనలు విన్నది, తీర్పు కూడా ఇచ్చింది. ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ స్వీకరించాలని, పిటిషనర్‌కు ధ్రువీకరణ రశీదు కూడా ఇవ్వాలని ఆదేశించింది. సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విజయం సాధించారు. ఇప్పుడు ఆ పార్లమెంటు స్థానంలోని అసెంబ్లీ నియోజకవర్గాలపై బీజేపీ కన్ను వేసినట్టు ప్రచారం జరుగుతున్నది. పార్టీ మారిన దానం నాగేందర్ పై వేటు పడితే.. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి మళ్లీ ఉప ఎన్నిక జరుగుతుందని, అప్పుడు బీజేపీ ఆ సీటును కైవసం చేసుకోవచ్చనే ఆలోచనలో ఉన్నట్టు విశ్లేషణలు వస్తున్నాయి. దానం నాగేందర్‌తోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లపైనా ఈ రోజు విచారణ జరిగింది. అయితే, స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి ముందే పిటిషనర్లు కోర్టుకు వచ్చారని ఏజీ తెలిపారు. స్పీకర్ ఇండిపెండెంట్ ట్రిబ్యునల్ అని, స్పీకర్ నిర్ణయంలో కోర్టుల జోక్యం ఉండదని చెప్పారు. సుప్రీంకోర్టు కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందన్నారు. మూడు నెలలైనా స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదని పేర్కొన్నారు. వివాదం కోర్టులో ఉన్నందున స్పీకర్.. పిటిషన్లను పరిశీలించలేదని, కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తూ ఉండొచ్చని వివరించారు.

## కోరుట్లలో కారు కష్టాలు



**కరీంనగర్, శుభ తెలంగాణ :** మ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కంచుకోట కోరుట్ల నియోజకవర్గం. వరుసగా నాలుగు ఎన్నికల్లో ఆ పార్టీయే గెలిచింది. 2009లో కోరుట్ల నియోజకవర్గం ఏర్పడితే ఇప్పటివరకు ఆ పార్టీయే గెలుస్తూ వస్తోంది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా?. జగిత్యాల, కోరుట్లలో కారు పార్టీ జోరు చూపింది. ఆ తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ గూటికి చేరిపోగా..కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాత్రం కారు దిగనంటూ మొండికేస్తున్నారట. దీంతో ఆపరేషన్ కోరుట్లను మొదలు పెట్టింది కాంగ్రెస్. బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల విద్యాసాగర్ కుటుంబానికి మంచి పట్టున్న ఈ నియోజకవర్గంలో ఇప్పుడు కొత్త సవాల్ ఎదుర్కొంటోంది. 2009లో తొలిసారి గెలిచినా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ క్యాడర్? 2014 నుంచి అధికారం అనుభవించడంతో ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో ఇమడలేకపోతున్నారు. గత ఏడాది పార్టీ అధికారం కోల్పోవడంతో ద్వితీయ శ్రేణి నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ పునాదులే షేక్ అవుతున్నాయంటున్నారు. ఇలా ముఖ్యమైన నేతలు అంతా కారు దిగేస్తుండటం సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు తలనొప్పిగా మారింది. రోజురోజుకూ కండువాలు మార్చే వారి సంఖ్య పెరుగుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరుగుతోంది. బీఆర్ఎస్ డీలా పడుతోంది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కు క్యాడర్ ను నిలుపుకోవడం సవాల్ గా మారింది. గతంలో ఆయన తండ్రి విద్యాసాగర్ రావు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ ఎన్నికల్లో ఆయన స్వచ్ఛందంగా తప్పుకోవడంతో సంజయ్ కు చాన్స్ వచ్చింది. ఐతే గెలిచిన తొలిసారి ఆయన ప్రతిపక్షానికి పరిమితం కావడంతో క్యాడర్ ను కట్టడి చేయలేకపోతున్నారంటున్నారు. కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ పెద్ద ఎత్తున చేపట్టగా, సంజయ్ మాత్రం ఆకర్ష్ కు ప్రభావితం కాలేదని చెబుతున్నారు. ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మంచి సంబంధాలు ఉండటంతో బీఆర్ఎస్ లో కొనసాగేందుకే ఎక్కువ మొగ్గ చూపుతున్నారు. ఐతే ఇక్కడ కాంగ్రెస్ ప్లాన్ బీ అమలు చేస్తూ?. కోరుట్లలో కారును గ్యారేజ్ కు పంపేలా కార్యకర్తలపై ఫోకస్ చేసింది. గత ఎన్నికల్లో ఓటమి పాలైన జువ్వాడి నరసింగరావుకు కోరుట్లలో పూర్తి బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటం.. నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే కన్నా జువ్వాడి మాటే చెల్లుబాటు అవుతుండటంతో గులాబీశ్రేణులు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయట. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పునాదులను గట్టిపరచుకోవాలనే ఉద్దేశంతో చురుగ్గా పావులు కదుపుతున్నారు జువ్వాడి నరసింగరావు. బీఆర్ఎస్ క్యాడర్ ను తనవైపు తిప్పుకుంటూ?. ఎమ్మెల్యేకు సవాల్ విసురుతున్నారు. మాజీ మంత్రి దివంగత రత్నకరరావు వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన నరసింగరావు? ఇప్పటివరకు గెలవలేకపోయారు. కానీ, పార్టీ అధికారంలో ఉండటంతో ఇన్చార్జిగా కోరుట్ల రాజకీయాన్ని ఇప్పుడు శాసిస్తున్నారు. కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తో సహ పలువురు కౌన్సిలర్లను కాంగ్రెస్ లోకి చేర్చుకున్నారు. మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ లో చేరేలా పావులు కదిపారు. మొత్తానికి నియోజకవర్గంలో ప్రధానమైన పట్టణాల్లో పట్టు సాధిస్తూ ఒక్కో అడుగే వేస్తున్నారు జువ్వాడి నర్సింగరావు. వచ్చే స్థానిక ఎన్నికల నాటికి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రాబల్యం కనిపించేలా పావులు కదుపుతున్న జువ్వాడి నరసింగరావు? ఎమ్మెల్యే సంజయ్‌కు చుక్కలు చూపిస్తున్నారంటున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ జోరుకు కళ్లెం వేసేలా ఎమ్మెల్యే ఎలా ముందుకు వెళతారనేది ఆసక్తిరేపుతోంది.

## గురుకుల పాఠశాల విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** మూడు రోజుల క్రితం జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థులు హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఫకీర్ కొండాపూర్ గ్రామనికి చెందిన ఆదేపు గణేష్, మెట్‌పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్షవర్ధన్ అనే విద్యార్థులను ఆదివారం పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్‌తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటం వలన నియోజకవర్గంలో లేనని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పాఠశాలను సందర్శించి భవిష్య త్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు. కాగా, పెద్దాపూర్ గురుకుల స్కూల్‌లో గురువారం అర్ధరాత్రి రాజారపు గణాధిత్య (13) అనే విద్యార్థి మరణించగా, మరో ఇద్దరు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110